ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09-12.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఈ రోజు ఎన్నికల సంస్కరణలపై చర్చ జరుపుతోంది.

2. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకం కింద ఇంతవరకు ఆవాస రంగంలో 7075.78 మెగావాట్ల సౌరశక్తి ఇంటికప్పు ఉత్పాదన సాధించారు.

3. పశ్చిమ బెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల ప్రత్యేక సవరణ జరుపుతున్న సిబ్బందిని బెదిరించడం, వారిపై దౌర్జన్యం చేయడం సంఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సుప్రీం కోర్టు ఈరోజు ప్రకటించింది.

4. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈరోజు తీవ్రమైన చలి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------------

**EVE. LS-DISCUSSION ELECTIONS**

ఎన్నికల సంస్కరణలపై లోక్సభలో ప్రస్తుతం చర్చ జరుగుతుంది. చర్చలో జోక్యం చేసుకుంటూ న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కాంగ్రెస్ పాలనలో ఎన్నికల ఓటర్ల జాబితా సవరణను అనేకమార్లు చేపట్టారని అయితే ఈ సమయంలో ఈ కసరత్తు పైన ప్రతిపక్షం ప్రశ్నలు లేవనెత్తుతోందని అన్నారు.

**BYTE - ARJUN RAM MEGHWAL**

మనదేశంలో ఓటింగ్ వ్యవస్థ అత్యుత్తమంగా పనిచేస్తుందని స్వాతంత్రం నాటి నుంచి ప్రతి ఒక్కరికి సమాన ఓటింగ్ హక్కులు ఉన్నాయని ఆయన చెప్పారు నరేంద్ర మోడీ ప్రభుత్వం నారీ శక్తి వందన అధినియం నిబంధనలను ఆమోదించడం ద్వారా లోక్సభ రాష్ట్ర శాసనసభలు ఢిల్లీ శాసనసభలో మొత్తం సీట్లలో మూడో వంతు మహిళలకు కేటాయించారని ఆయన గుర్తు చేశారు.

ఈ చర్చలో పాల్గొంటూ భారతీయ జనతా పార్టీకి చెందిన నిషికాంత్ doobe బిజెపి జాతీయ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తుందని ఓటు బ్యాంకు కోసం కాదని స్పష్టం చేశారు ప్రతిపక్షాలు ప్రత్యేక ఓటర్ల జాబితా అంశాన్ని రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ తృణమూల్ కాంగ్రెస్ ఝార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీలు మనదేశంలో అక్రమ వలసదారుల ఓట్ల పైన ఆధారపడతారు కనుక ఓటర్ల జాబితా సవరణను వ్యతిరేకిస్తున్నాయని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఎన్నికల ప్రధాన కమిషనర్లను స్వార్థ ప్రయోజనాలతో నియమించేదని కూడా ఆయన ఆరోపించారు.

అంతకుముందు మాట్లాడుతూ లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో డూప్లికేట్ ఓటర్ల అంశాన్ని ప్రస్తావించారు. బీహార్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పైన ఎన్నికల కమిషన్ను ప్రశ్నిస్తూ ఆయన 1,20,000 డూప్లికేట్ ఫోటోలు ఓటర్ల జాబితాలో ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలో భాగంగా అన్ని పార్టీలకు నెల రోజులకు ముందుగా ఓటర్ లిస్టులను అందించాలని సి సి టీవీ ఫుటేజ్ ను ధ్వంసం చేసేందుకు అనుమతించే చట్టాన్ని ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన మనీష్ తివారీ ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సవరణ ఎందుకు చేపట్టిందో కారణాలు చెప్పాలని దేశంలో అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా కొనసాగుతున్నప్పటికీ ప్రత్యేక సవరణ నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్కు న్యాయబద్ధమైన కారణాలు లేవని ఆయన ఆరోపించారు.

బిజెపికి చెందిన సంజయ్ జస్వాల్ మాట్లాడుతూ ప్రతిపక్షం ఇటీవల ముగిసిన బీహార్ ఎన్నికల్లో తమ ఘోర పరాజయం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఓటర్ల జాబితా సవరణ గురించి నిరసన వ్యక్తం చేస్తోందని ఆయన అన్నారు. సమాజ్వాది పార్టీ నాయకుడా అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సంస్కరణలు అమలు చేయాలంటే ఎన్నికల కమిషన్ నిష్పక్షపతంగా పనిచేయాలని అన్నారు ఓటింగ్కు బ్యాలెట్ పేపర్లకు మరోసారి వెనుతిరగాలని ఆయన అన్నారు జర్మనీ అమెరికా వంటి దేశాల్లో సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి జరిగినప్పటికీ వారు బ్యాలెట్ పేపర్లు ఉపయోగిస్తుండగా భారత్ మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎందుకు ఉపయోగిస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కళ్యాణ బెనర్జీ వివిధ దేశాల్లో బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఒత్తిడి కారణంగా ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు శివసేన ఉత్తర వర్గానికి చెందిన అనిల్ దేశాయి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టం నిర్వీర్యం అయిపోయిందని ఎన్నికల ఓటింగ్ యంత్రాల స్థానంలో బ్యాలెట్ పేపర్లు తిరిగి తీసుకురావాలని అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుప్రియ శూల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అవినీతి హింసకాండ గురించి ప్రస్తావించరు.

కేంద్రమంత్రి జనతాదళ్ యునైటెడ్ నాయకుడు రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణ చేపట్టడం సరైనదని మనదేశంలో ఎన్నికలు నిష్పక్షికంగా నిర్వహిస్తున్న విషయం ప్రపంచానికి తెలుసని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికల్లో గెలిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మీద ఒక మాట అనరని ఓడిపోయిన వెంటనే వారికి ఆ యంత్రాల్లో ఎన్నో సమస్యలు కనిపిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రతిపక్షం ఎన్నికల కమిషన్ విమర్శించడం తగినది కాదని అన్నారు.

**NSD**

-------------------------

**PM SURYA GHAR**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఆవాస రంగంలో ఇంతవరకు ఇంటి పైకప్పుల ద్వారా 7075 మెగా వాట్ల సౌరశక్తి ఉత్పాదన జరిపినట్లు ప్రభుత్వం ఈరోజు రాజ్యసభలో తెలియజేసింది. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో నూతన పునర్వినియోగ ఇంధన మంత్రి శ్రీపాద యశో నాయక్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 2026 27 ఆర్థిక సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయల ఖర్చుతో ఆవాస రంగంలో కోటి ఇళ్లపై కప్పుల పైన సౌర విద్యుత్ పరికరాలు అమరుస్తారని తెలియజేశారు గుజరాత్ లో అత్యధికంగా ఇంటి పైకప్పు నుంచి సౌరశక్తి ఉత్పాదన ప్రారంభమైందని ఆయన తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించిన జాతీయ పోర్టల్ పై దరఖాస్తు చేసుకోవడం ద్వారా స్థానిక డిస్కం లో విద్యుత్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందవచ్చునని ఆయన తెలియజేశారు. ఇంతవరకు జాతీయ పోర్టల్ పై 53½ లక్షల దరఖాస్తులు అందాయని ఆయన తెలియజేశారు.

**NSD**

--------------------------

**SC-SIR**

పశ్చిమ బెంగాల్ లోను ఇతర రాష్ట్రాల్లోనూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ టు పాయింట్ ఓ కసరత్తు చేపడుతున్న బూత్ లెవెల్ అధికారులు ఇతర సిబ్బంది పైన దౌర్జన్యం చేయడం వారిని బెదిరించిన సంఘటనల పట్ల సుప్రీంకోర్టు ఈరోజు తీవ్రంగా స్పందించింది ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జై మాల్యా బాక్చి లతో కూడిన ధర్మాసనం ఎన్నికల కమిషన్కు ఈ విషయం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ విషయంలో సహకరించని సందర్భాలను తీవ్రంగా పరిగణించి చర్య తీసుకోవాలని ఆదేశించింది.

**NSD**

--------------------------

**LS-SABHASAAR**

వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగే సమావేశాల సారాన్ని ఒకే చోట అందుకునేందుకు వీలు కల్పించే సభ సార్ ఉపకరణాన్ని ఇంతవరకు 92,376 గ్రామపంచాయతీలో ఉపయోగించాలని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈరోజు తెలియజేసింది. లోక్సభలో ఈరోజు లిఖిత పూర్వక సమాధానమిస్తూ పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్. సభ సార్ యాప్ ఉపయోగం గురించి పంచాయతీలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ యాప్ ఉపయోగం గురించి తమ సమాచారం అందించామని ఆయా ప్రభుత్వాలు తమ పంచాయితీలకు ఈ సమాచారాన్ని పంపిణీ చేశాయని మంత్రి చెప్పారు. అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు గ్రామపంచాయతీలు తమ గ్రామ సభ పంచాయితీ సమావేశాలను అందులో చేర్చాలని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రారంభించిన సభా సార్ అనే ఉపకరణం కృత్రిమ మేధస్సు సహాయంతో వివిధ సమావేశాల్లో జరిగిన వాటిని వాయిస్ టు టెక్స్ట్ పద్ధతి ద్వారా పొందుపరుస్తుంది.

**NSD**

-------------------------

**LS- PM KISAN**

పీఎం కిసాన్ పథకం ప్రారంభమైన నాటి నుంచి 21 వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా రైతులకు పంపిణీ చేస్తుంది. లోక్సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిదారులకు ఈ సహాయాన్ని పంపిణీ చేశామని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు పిఎం కిసాన్ పోర్టల్ ద్వారా అందించిన సమాచారం ఆధారంగా ప్రత్యక్ష నగదు బదిలీ జరిపామని చెప్పారు.. పీఎం కిసాన్ పథకం కింద నేరుగా ఎటువంటి నగదు పంపిణీ లక్ష్యాలను నిర్ధారించుకోలేదని కూడా ఆయన తెలియజేశారు.

**NSD**

-------------------------

**JITENDRA SINGH- CSC**

ఉద్యోగుల కు ఉత్తేజం కలిగించి వారి పనితీరును మరింతగా మెరుగుపరిచేందుకు ఎప్పటికప్పుడు పదోన్నతి కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పింఛన్ల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు పునరుద్ఘాటించారు ఈరోజు పార్లమెంటులో కేంద్ర సచివాలయం గ్రూప్ సి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తనని కలుసుకున్న సమయంలో మాట్లాడుతూ కేంద్ర సచివాలయ సేవలలో మూడు విభాగాల్లో భారీ స్థాయిలో ప్రమోషన్లు అమలు చేశామని గుర్తు చేశారు.

**NSD**

---------------------------

**RS – AYUSHMAN**

ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కింద గత ఆర్థిక సంవత్సరంలో 28 వేల కోట్ల రూపాయల వరకు చెల్లింపులు జరిపినట్లు ప్రభుత్వం తెలియజేసింది. రాజ్యసభలో ఈరోజు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ఇంతవరకు రెండు కోట్లకు పైగా క్లెయిమ్ లకు ఈ చెల్లింపులు జరిపారని చెప్పారు 5 లక్షల రూపాయల వరకు ప్రతి కుటుంబానికి వార్షికంగా భీమా కల్పించే ఈ పథకం కింద 12 కోట్ల కుటుంబాలకు ఇంతవరకు ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వం చెల్లించింది ఈ ఏడాది అక్టోబర్ నాటికి 42 కోట్ల 31 లక్షల ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేశామని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

చత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఒడిశా పంజాబ్ తెలంగాణ వితర్భలో ఈరోజు తీవ్రమైన చలి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది అస్సాం మేఘాలయ తూర్పు ఉత్తర

ప్రదేశ్ నాగాలాండ్ మణిపూర్ మిజోరం త్రిపురలో దట్టమైన పొగ మంచు అలముకునే అవకాశాలు ఉన్నాయి అండమాన్ నికోబార్ దీవుల్లో రేపటి వరకు ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలియజేస్తుంది.

**NSD**

-------------------------

**T20 - CRICKET**

భారతD, సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య మొదటి టీ 20 క్రికెట్ మ్యాచ్ ఈ రోజు కటక్ లోని బారాబతి స్టడియం లో జరుగుతోంది. టాస్ గెలిచిన సౌత్ ఆఫ్రికా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. అయిదు మ్యాచ్ ల సీరీస్ లో ఇది మొదటి మ్యాచ్.

**NSD**

-------------------------

**VE. LS-DISCUSSION ELECTIONS**

Discussion on election reforms is underway in the Lok Sabha. Intervening in the discussion, Law and Justice Minister Arjun Ram Meghwal said, Special Intensive Revision (SIR) of Electoral rolls were conducted several times during the Congress regime, but now the opposition is raising questions over the exercise. He lauded the country's voting structure saying that everyone got equal voting rights since Independence. He said, Narendra Modi government passed the Nari Shakti Vandan Adhiniyam which seeks to reserve one-third of the total number of seats for women in Lok Sabha, State Legislative Assemblies and Delhi Assembly.

Participating in the discussion, Nishikant Dubey of BJP said, BJP does the politics of national interest, rather than vote bank politics. He accused

the opposition parties for doing politics on Special Intensive Revision (SIR) of electoral rolls. He alleged that Congress, Trinamool Congress and Jharkhand Mukti Morcha win due to the votes of infiltrators that is why they are opposing the SIR. He also accused the Congress for appointing the Chief Election Commissioners for their vested interest during their tenure.

Speaking on the election reforms, Leader of Opposition in the Lok Sabha and Congress leader Rahul Gandhi raised the issue of duplicate voters in the electoral rolls. He questioned the Election Commission on the SIR in Bihar, alleging that one lakh 20 thousand duplicate photos exist in the voting list. On the electoral reform, Mr. Gandhi said, reform requires machine-readable voter lists for all parties a month before polling, and demanded withdrawal of the law that permits destruction of CCTV footage.

Earlier, initiating the discussion, Manish Tewari of Congress said, the Election Commission should give the reasons for carrying out the SIR. He said, SIR is ongoing in many states in the country, but the Election Commission has no legal justification to hold SIR. Mr Tewari also suggested that either VVPAT should be counted in full or the country should revert to paper ballots. Sanjay Jaiswal of BJP said that the opposition is raising the issue of SIR to distract people from their heavy losses in the recently-concluded Bihar elections. He accused the Congress for vote chori during their government.

Samajwadi Party leader Akhilesh Yadav said that the electoral reforms are only possible if the Election Commission functions in an unbiased manner. He suggested moving back to ballot papers for voting. Mr Yadav wondered if more technologically advanced nations like Germany and the United States conduct voting through ballot paper then why India is using EVMs. Kalyan Banerjee of Trinamool Congress alleged that many BLOs in different parts of the country have lost their lives due to the SIR work pressure. Shiv Sena (UBT) MP Anil Desai said that the anti-defection law has become toothless. He said EVMs should be replaced by ballot papers. NCP (SCP) leader Supriya Sule spoke about violence and corruption during the elections. RJD MP Abhay Kumar Sinha questioned the conduct of elections in Bihar. He demanded that there should be independent verification of VVPATs. Amra Ram of CPI (M) demanded impartial reforms

in the election commission, restriction on corporate funding to political parties and government funding for political parties to fight polls.

Union Minister and JD (U) leader Rajiv Ranjan (Lalan) Singh said the Election Commission is undertaking the Special Intensive Revision of electoral rolls and it is doing the right thing. He said, the world has seen that elections in India are conducted in an impartial manner. He took a dig at the opposition saying that if they win in the election then they have no issue with the EVM, but when they lose, they see problems in EVMs. Lavu Shri Krishna Devarayalu of TDP also criticized the opposition for raising questions on the Election Commission. He suggested the adoption of a single unified electoral roll for national, state and local body elections. Arun Bharti of Lok Janshakti Party (Ramvilas) reminded opposition of booth capturing during 1980s and 1990s. He said, SIR is conducted to clean electoral rolls and it is bringing out the real power of politics.

Shrikant Shinde of Shiv Sena said, the world recognizes India as a mother of democracy due to its transparent elections. He suggested a single electoral roll for all elections.

**PM SURYA GHAR**

A total of 7075.78 Megawatts of rooftop solar capacity has been installed in the country under the PM Surya Ghar Muft Bijli Yojana scheme in the residential sector. Replying to during the question hour in Rajya Sabha, Minister of State for New and Renewable Energy, Shripad Yesso Naik said the scheme aims to achieve rooftop solar installations in one crore households in the residential sector by financial year of 2026-27 with an outlay of 75,021 crore rupees. Under the scheme Gujarat is number one state in the roof top installation with a total capacity of 1,828.05 MW. In another question, the Minister stated that it is a demand driven scheme for installation of rooftop solar (RTS) systems, wherein all residential consumers in the country having grid connected electricity connection of the local DISCOM can avail the benefits by applying on the National Portal of the scheme. The Minister said a total of 53,54,099 applications have been received on the National Portal and 19,17,698 RTS systems have been installed across the country. He further added that a total of

13,793.15 crore rupees has been disbursed under Central Financial Assistance (CFA) to the beneficiaries of the scheme.

**LS-SABHASAAR**: The Ministry of Panchayati Raj today informed that a total of 92 thousand 376 Gram Panchayats have used the SabhaSaar tool for automated meeting summarisation across States and Union Territories. In a written reply in Lok Sabha today Minister of Panchayati Raj, Rajiv Ranjan Singh said that The Ministry is continuously striving to create greater awareness about the functionalities of SabhaSaar. He added that a standard operating procedure was conveyed to the States and Union Territories who conveyed it further to the Panchayats. The Minister informed that SabhaSaar has been made available to all States and Union Territories and Gram Panchayats are progressively adopting it for routine Gram Sabha and Panchayat meetings. SabhaSaar is an AI-enabled voice-to-text meeting summarisation tool which was launched on 14th August this year.

**LS- PM KISAN**

The Centre has disbursed over four lakh Crore rupees through 21 installments since the inception of the PM-KISAN scheme. Replying to Supplementaries during Question Hour in the Lok Sabha today, Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan said, the assistance under transferred to the beneficiaries through Direct Benefit Transfer mode, based on the verified data received from the States and Union Territories on the PM-KISAN portal. Mr Chouhan said, there is no physical and financial target under the PM-KISAN Scheme.

**RS - AYUSHMAN**

Government has said that over two crore claims amounting to more than 28 thousand crore rupees have been settled in the last financial year

under the Ayushman Bharat - Pradhan Mantri Jan Arogya Yojana. Minister of State for Health and Family Welfare Prataprao Jadhav said this in a written reply to a question in Rajya Sabha today. He said, the scheme provides health cover of five lakh rupees per family per year for secondary and tertiary care hospitalization to 12 crore families. Mr Jadhav informed that as of October this year, more than 42 crore 31 lakh Ayushman cards have been created under the scheme. The Minister said, more than 89 lakh cards have been issued under the Ayushman Vay Vandana category for senior citizens.

**JITENDRA SINGH- CSC:** Personnel, Public Grievances and Pensions Minister Dr Jitendra Singh today reiterated the government's emphasis on timely promotions to keep the employees motivated to work and perform. During the interaction with a delegation from the Central Secretariat Services Group C Employees' Association at Parliament, Dr Singh pointed out the large-scale promotions undertaken across the three services- Central Secretariat Service, Central Secretariat Stenographers' Service and Central Secretariat Clerical Service. He also noted that in order to clear the stagnation of several decades piled up by the earlier government, the Department of Personnel and Training had undertaken an exercise of mass promotions and also cleared the backlog promotions for reserved vacancies. The Minister recalled that more than 8,000 promotions were affected on June 30, 2022 alone, and over 16,200 promotion orders have been issued between 2022 and 2024 across various grades. A detailed representation highlighting issues related to service matters, including promotions and cadre restructuring were submitted by the delegation during the meeting with Dr Singh.

**SC-SIR**: The Supreme Court today took serious note of BLOs and other officials engaged in SIR 2.0 being threatened in West Bengal and other states, and asked the Election Commission to bring such instances to its notice. A bench of Chief Justice Surya Kant and Justice Joymalya Bagchi asked the poll panel to take serious notice of the lack of cooperation by

different state governments in the work for Special Intensive Revision (SIR) of electoral rolls.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions over Chhattisgarh, Madhya Pradesh, Odisha, Punjab, Telangana and Vidarbha today. Dense Fog conditions are expected today in isolated pockets over Assam, Meghalaya, East Uttar Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura and Odisha. The Weather agency said that thunderstorms and lightning conditions are likely to prevail over Andaman and Nicobar Islands till tomorrow.